

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 296 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 6-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## ఒక్క కేసైనా పెట్టారా?




**- తెలంగాణలో మేము కేసు పెట్టాం - జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వినతి - పాలమూరు, సీతమ్మసాగర్, డిండికి పర్యావరణ అనుమతులివ్వండి - కేంద్ర మంత్రి భూపేందర్‌కు రేవంత్ విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 (వన్‌నేషన్):** ప్రధాని నరేంద్రమోదీని, ఆయన తల్లిని సోషల్ మీడియాలో అసభ్యకరంగా దూషించిన ఘటనలపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్క కేసైనా నమోదు చేశారా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కానీ, తెలంగాణలో తాము కేసు పెట్టామని తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి బయటికి వస్తుండగా.. మీడియా అడిగిన ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి బదులిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో తెలంగాణలో కేసు నమోదు చేసిన డీసీపీని బదిలీ చేయడంపై స్పందిస్తూ.. తమ ప్రభుత్వం చట్టానికి లోబడే ముందుకెళుతోందని చెప్పారు. వచ్చిన ఫిర్యాదు ఆధారంగానే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అధికారులను బదిలీ చేయడమనేది ముఖ్యమంత్రికి ఉన్న విచక్షణాధికారమని, అది రాజ్యాంగం కల్పించిన బాధ్యతల్లో ఒకటని అన్నారు. అయితే, ఈ కేసు వ్యవహారంలో ఒక డీఎస్పీ బదిలీపై ఢిల్లీలో ఉన్న కొందరు పనీపాటా లేని నాయకులు విమర్శలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విద్యార్థులను, ఇతర పార్టీల నాయకులను బీజేపీ నేతలు అత్యంత అసభ్యకరమైన, పరుష పదజాలంతో దూషిస్తున్నారని తప్పుబట్టారు. మరోవైపు ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని తెలిపారు. బుధవారం కేంద్రమంత్రితో ఆయన కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి రేవంత్ సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యం, ప్రాజెక్టుకు అనుమతులు కోరుతూ ప్రధానమంత్రికి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జలశక్తికి పంపిన లేఖ విషయాన్ని సీఎం ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.

## సంగారెడ్డి నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధికి నిధులు మంజూరు

**- జగ్గారెడ్డి, నిర్మల - 83 కిలోమీటర్ల మేర అందుబాటులోకి రానున్నకొత్త రోడ్లు - 29 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లు - 54 కిలోమీటర్లు పంచాయతీరాజ్ రోడ్లు - త్వరలోనే పనులు ప్రారంభించేందుకు కసరత్తు - అధికారులతో సమీక్షించిన జగ్గారెడ్డి, నిర్మల**



**సంగారెడ్డి, ఆగస్టు 5 (వన్‌నేషన్):** సంగారెడ్డి నియోజకవర్గంలో 83కిలోమీటర్ల పొడవున రోడ్లను నిర్మించేందుకు రూ.100 కోట్ల నిధులు మంజూర య్యాయని జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. ఈ అంశమై ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కనీసం పాడైపోయిన రోడ్లను బాగు చేసేందుకు రెన్యువల్ కూడా చేయించలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో వేసిన రోడ్లనే ఇప్పటికీ ప్రజలు ఉపయోగిస్తు న్నారని, మరమ్మతులకు గురికావడంతో పదేళ్లుగా పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలయ్యార న్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రధాన మార్గాలను, గ్రామాలను, మండల కేంద్రాలను, పట్టణాలను కలిపేలా రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొత్తగా కావాల్సిన కొన్ని రోడ్లు, గతంలో పూర్తి చేసి పెండింగులో ఉన్న బిల్లులకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. పెండింగ్? బిల్లులను వెంటనే ఇప్పించేలా తాను సీఎం రేవంత్? రెడ్డితో పాటు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి మాట్లాడతానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

### ఆర్ అండ్ బీ రోడ్లను బాగు చేయనున్నారిలా!

జాతీయ రహదారి 65 నుంచి వయా లక్డారం, బ్యాతోల్ మీదుగా ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామం వరకు 6.20కిలోమీటర్ల మేర

5లో

## అంగరంగ వైభవంగా మహమ్మద్ కైజర్ భాయ్ జన్మదిన వేడుకలు




**ఎల్బీనగర్/వన్ నేషన్ :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సిల్వర్ ప్లేట్ మల్టీ రెస్టారెంట్స్ ప్రొప్రైటర్ మహమ్మద్ కైజర్ భాయ్ జన్మదిన వేడుకలు చింతలకుంటలోని తన నివాసంలో బుధవారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కైజర్ భాయ్ తో కేక్ కట్ చేయించి గజమాలల తో శాలువలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిల్వర్ ప్లేట్ మల్టీ రెస్టారెంట్ యాజమాన్యం మాట్లాడుతూ తమ ప్రొప్రైటర్ మహమ్మద్ కైజర్ భాయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో కైజర్ భాయ్ జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మహమ్మద్ కైజర్ భాయ్ మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసి తనకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిడబ్ల్యూజెఎఫ్ కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకన్న**



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (వన్‌నేషన్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో బుధవారం రోజు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం జన్మదిన వేడుకలు కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి, ఒకరినొకరు తినిపించుకోని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ జర్నలిజంలో తనదైన శైలిలో ఉత్తమ సేవలందిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఎన్నో సంచలనాత్మకమైన విశేషాలు వార్తలు ఎప్పటికప్పుడు సమాజానికి అందిస్తూ సమాజ సేవ చేస్తున్న ఆయన జన్మదినం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా కట్టెల మల్లేశం మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, కూకట్పల్లి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, కూకట్పల్లి కార్యవర్గ సభ్యులు సుజాత, నవీన్, సభ్యులు కోటేష్ ,శివ రామ్, పుట్టి నగేష్, ప్రహ్లాద్ కుమార్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని




అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240


# రెండు ఇంటర్నేషనల్ రికార్డ్స్ సాధించబోతున్న శ్రీమతి కూడిగంటి అర్చన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు రాష్ట్ర మంత్రులు

**- విజయం మీదే అన్న రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్ అధినేత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింప్సన్ వరిగంజి**




**కరీంనగర్, ఆగస్టు 5 (వన్‌నేషన్):** కరీంనగర్ పట్టణం కళాభారతి ఆడిటోరియం లో శ్రీమతి కూడిగంటి అర్చన ఆగస్టు 7వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 7 గంటల పాటు 70 పాటలు 7 రకాల వాయిద్యాల సహకారంతో ఏడు భాషల్లో పదహారు మంది (16@ 1+6R7) సహ గాయకులతో యుగళ గీతాలు ఏకగళ గీతాలు పాడి వినిపిస్తుందని ఈ కార్యక్రమం రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్ మరియు సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్ పర్యవేక్షణలో జరుగుతుందని రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్ అధినేత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింప్సన్ వరిగంజి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ మంత్రివర్యులు ప్రస్తుత శాసనసభ సభ్యులు శ్రీ గంగుల కమలాకర్ గార్లు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# డా. పెరుక రాజుకు అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ జీవితకాల సభ్యత్వం



**హైదరాబాద్, ఆగస్టు 5 (వన్‌నేషన్):** ప్రముఖ కవి, రచయిత, సాహిత్య విమర్శకుడు, బహుభాషా అనువాదకుడు, భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ అధికారి డా. పెరుక రాజు గారికి సాహిత్యం, అనువాదం, నైతిక విలువల పరిరక్షణ, మానవతా సేవా రంగాల్లో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ జీవితకాల సభ్యత్వాన్ని ప్రదానం చేసింది. భారతమాత గర్వించే తెలంగాణ ముద్దు బిడ్డ డా. పెరుక రాజు గారు వాణిజ్యశాఖలో పట్టభద్రులై, ఆంగ్ల సాహిత్యంలో స్నాతకోత్తర పట్టా, డాక్టరేట్‌తో పాటు మూడు గౌరవ డాక్టరేట్‌లను పొందారు. వివిధ భాషల్లో పదమూడు గ్రంథాలను రచించిన ఆయన కవిత్వం, కథా సాహిత్యం, సాహిత్య విమర్శ, అనువాద రంగాల్లో విశిష్ట సేవలందించారు. దేశభక్తి, మానవీయ విలువలు, సామాజిక న్యాయం, జాతీయ సమైక్యత ఆయన రచనల్లో ప్రతిధ్వనించే ప్రధానాంశాలు. "మై గిఫ్ట్" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడిగా విద్య, సేవ, మానవతా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలందిస్తున్న డా. పెరుక రాజు గారు "ప్రోత్సాహమే గొప్ప బహుమతి" అనే సందేశంతో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జెర్నైల్ సింగ్ ఆనంద్, డాక్టర్ పి. రామకృష్ణ మరియు ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాజా హెర్మన్ సెకులిచ్ మాట్లాడుతూ, సాహిత్యం, నైతిక విలువలు, సాంస్కృతిక సమైక్యత, మానవతా సేవల పట్ల డా. పెరుక రాజు గారు చూపిన జీవితకాల అంకితభావానికి గుర్తింపుగానే ఈ గౌరవాన్ని ప్రదానం చేసినట్లు తెలిపారు. సైనికుడిగా, సాహితీవేత్తగా, మానవతావాదిగా ఆయన అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ గౌరవాన్ని అందుకున్న డా. పెరుక రాజు గారు డాక్టర్ జెర్నైల్ సింగ్ ఆనంద్, డాక్టర్ పి. రామకృష్ణ, డాక్టర్ మాజా హెర్మన్ సెకులిచ్, అలాగే అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాహిత్య సేవ, మానవీయ విలువల పరిరక్షణ, సమాజ సేవకు మరింత అంకితభావంతో కొనసాగిస్తానని పేర్కొన్నారు. అంతర్జాతీయ నైతిక విలువల అకాడమీ జీవితకాల సభ్యత్వం డా. పెరుక రాజు గారి సాహిత్య, నైతిక, మానవతా సేవలకు అంతర్జాతీయ స్థాయిలో లభించిన మరో విశిష్ట గౌరవంగా నిలిచింది.

# కూకట్పల్లి టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం షురూ: ఎర్ర యాకన్న





**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (వన్ నేషన్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి ఆగస్టు 15 వరకు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి జర్నలిస్టు సభ్యత్వం తీసుకుని సంఘటిత శక్తిని పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యేవిధంగా చూస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం వద్ద బలంగా వాదించి సాధించే దిశగా సంఘం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండల్ రెడ్డి, కూకట్పల్లి కార్యవర్గ సభ్యులు సుజాత, నవీన్, సభ్యులు కోటేష్ ,శివ రామ్, పుట్టి నగేష్, ప్రహ్లాద్ కుమార్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# కత్తి మీద సాములా జర్నలిస్టుల వృత్తి...

**ప్రజాస్వామ్య పరిరక్షణలో కలం యోధుల సవాళ్లు...**

ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిజం వృత్తి ఎంత గొప్పదో, అంతే ప్రమాదాలతో కూడుకున్నది. "జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము" అనే సామెత నేటి పరిస్థితులకు అక్షరాలా సరిపోతుంది. ప్రజలకు నిజాలను చేరవేయడం, అధికార వ్యవస్థను ప్రశ్నించడం, సమాజంలో జరుగుతున్న అవకతవకలను వెలుగులోకి తేవడం వంటి బాధ్యతలను జర్నలిస్టులు నిత్యం నిర్వర్తిస్తున్నారు.

వార్త రాయడం మాత్రమే జర్నలిస్టు పని కాదు. సమాజం పలకని గొంతుకగా మారడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, బాధితులకు న్యాయం జరిగేలా వ్యవస్థ దృష్టికి తీసుకెళ్లడం కూడా జర్నలిస్టు ధర్మం. ప్రజలకు తెలియని నిజాలను వెలుగులోకి తీసుకురావాలంటే ఎన్నో అడ్డంకులను దాటాల్సి వస్తుంది. అందుకే ఈ వృత్తిని "కత్తి మీద సాము"తో పోలుస్తారు.

జర్నలిస్టు కలం కేవలం వార్తలను రాయడానికి మాత్రమే కాదు, సమాజానికి దిశానిర్దేశం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. అలాంటి విలువైన వృత్తిని గౌరవించడం, నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులను ప్రోత్సహించడం సమాజ శ్రేయస్సుకు అవసరం. నిజం కోసం నిరంతరం పోరాడే జర్నలిస్టుల సేవలు ప్రజాస్వామ్యానికి శాశ్వత బలంగా నిలుస్తాయి.

నిజాన్ని వెలికితీసే క్రమంలో బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీయ జోక్యాలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక విమర్శలు ఎదుర్కోవడం నేటి జర్నలిస్టులకు సాధారణ విషయంగా మారింది. ఒక వార్త పాఠకుడి చేతికి చేరేలోపు జర్నలిస్టు అనేక దశలను దాటుతాడు. సమాచార సేకరణ, సంబంధిత పత్రాల పరిశీలన, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, అధికారుల స్పందన, వాస్తవ నిర్ధారణ, చట్టపరమైన అంశాల పరిశీలన వంటి ప్రక్రియల అనంతరమే విశ్వసనీయ కథనం రూపుదిద్దుకుంటుంది. ఈ క్రమంలో ఓ జర్నలిస్ట్ యొక్క ఎన్నో గంటల శ్రమ, మానసిక ఒత్తిడి, ఆర్థిక వ్యయం దాగి ఉంటుంది. వార్త సేకరణ నుంచి వార్త ప్రచురితమైన అనంతరం సైతం జర్నలిస్ట్ ప్రాణాలకు ముప్పు ఉండటంతో పాటు వారి కుటుంబాల్లో అనుక్షణం ఆందోళన ఉండటం నగ్నసత్యం. వరదలు, అగ్నిప్రమాదాలు, అల్లర్లు, అంటువ్యాధులు, యుద్ధ వాతావరణం, ప్రమాద ప్రాంతాలు... ఎక్కడ సంఘటన జరిగినా ముందుగా చేరేది జర్నలిస్టే. ప్రజలకు నిజమైన సమాచారం అందించాలనే కర్తవ్యంతో వారు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తుంటారు. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులు కూడా నిరంతరం ఆందోళనలో ఉంటారు.

సమాజంలో మార్పుకు, ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వాలను జవాబుదారులుగా నిలబెట్టడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం. అందువల్ల వారి స్వేచ్ఛ, భద్రత, వృత్తిపరమైన హక్కులను కాపాడడంలో ప్రభుత్వాలతో పాటు ప్రతి ప్రజాస్వామ్య సమాజం బాధ్యతగా గుర్తించాలి.

డిజిటల్ యుగంలో అనునిత్యం జర్నలిస్టులకు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. సోషల్ మీడియా విస్తరణతో క్షణాల్లో సమాచారం వ్యాప్తి చెందుతోంది. అయితే అదే వేగంతో తప్పుడు వార్తలు, మార్ఫింగ్ వీడియోలు, దుష్ప్రచారం కూడా పెరుగుతున్నాయి. ఆర్థిక సంక్షోభం మీడియా రంగాన్ని వెంటాడుతోంది. డిజిటల్ మీడియా పెరుగుదలతో సంప్రదాయ మీడియా సంస్థలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉంటేనే నిజం వెలుగులోకి వస్తుంది. భయరహిత వాతావరణంలో పనిచేసే అవకాశం కల్పించినప్పుడే జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను బయటపెట్టగలరు. మీడియా స్వేచ్ఛ అనేది జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, ప్రజల తెలుసుకునే హక్కుకు కూడా పునాది. జర్నలిస్టుల భద్రత, వృత్తిపరమైన స్వాతంత్ర్యం, సంక్షేమం కోసం ప్రభుత్వాలు, సమాజం, మీడియా సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. కలం ఒక ఆయుధం కాదు... సమాజానికి అద్దం లాంటిది. జర్నలిస్టు చేతిలోని కలం ఎవరినీ లక్ష్యంగా చేసుకునే ఆయుధం కాదు; సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రతిబింబించే అద్దం. ఆ అద్దంలో కనిపించే లోపాలను సరిదిద్దుకోవడం వ్యవస్థ బాధ్యత. నిజాన్ని రాసే ప్రతి జర్నలిస్టు ప్రజాస్వామ్యానికి కావలాదారుడే. అందుకే జర్నలిస్టులను గౌరవించడం అంటే ప్రజాస్వామ్య విలువలను గౌరవించినట్లే.



-డాక్టర్ సయ్యద్
ఇక్రాముల్లా హుసైనీ
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
సెల్: 9849073143

# కడివెళ్లలో ఘనంగా మొహరం "జల్తార్" వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కె.ఆర్. మురహరి రెడ్డి**



**ఎమ్మిగనూరు ఆగస్టు 5 (వన్ నేషన్ ప్రతినిధి):** మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగ అనంతరం కడివెళ్ల గ్రామంలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించే "జల్తార్" వేడుకలు ఈ ఏడాది అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కె.ఆర్. మురహరి రెడ్డి గారికి గ్రామ ప్రజలు, యువత, పార్టీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా శ్రీ మురహరి రెడ్డి గ్రామంలోని పెద్దయ్య తాత దర్గాను సందర్శించి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మతాలు వేరైనా మనందరినీ కలిపేది మానవత్వం. పరస్పర గౌరవం, ప్రేమ, సోదరభావం ఉన్నప్పుడే సమాజం శాంతియుతంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల ఐక్యతే మన సమాజానికి నిజమైన బలం."అని పేర్కొన్నారు. జల్తార్ వేడుకలకు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని మత సామరస్యాన్ని చాటిచెప్పారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి నిర్వహించిన ఈ వేడుకలు కడివెళ్ల గ్రామ సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి.



ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది కూకట్పల్లి ఎమ్మెల్యే తీరు ..

**- డబుల్ బెడ్‌రూం కేటాయింపుపై యాగీ ..యాగీ - పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాదే - కులం పేరు వాడుకునే దొర పోకడ మాకెరుకే .. - ఖమ్మం ఏమన్నా పాకిస్తాన్లో ఉందా ! - రంగారెడ్డిజిల్లా ,కుత్బుల్లాపూర్ తెలంగాణాలో లేవా ..? - పేదలకు ఇళ్లిస్తే ఇంత కడుపుమంటా ..!**

కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (వన్‌నేషన్): కూకట్పల్లి ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి మరీ నవ్వులపాలయ్యారని కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. 144 డబుల్ బెడ్‌రూం ల విషయంలో లావాదేవీలు,బేరసారాలు చేసింది ఎవరో కూకట్పల్లి ప్రజకు బాగా తెలుసన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే నిజమైన పేదలను గుర్తించి ఇళ్ళు పంపిణి చేశామని,ఎక్కువశాతం ఇళ్ళు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పేద లంబాడి కుటుంబాలకు దక్కిన విషయం ఎమ్మెల్యే కు తెలియదా అని ప్రశ్నించారు.కూకట్పల్లిలో తెలంగాణ లోని ప్రతి జిల్లా నుంచి ఉపాధికోసం అనేక మంది వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని.. వారిలో పేదల గుర్తించి రాష్ట్ర మంత్రులు రికమండేషన్ చేస్తే దాన్ని కూడా ఎమ్మెల్లే తట్టుకోలేక దొర బుద్ధి చూపిస్తున్నారని దుయ్యబట్టారు.గత 10 ఏళ్లుగా ఎమ్మెల్యే చేసిన అక్రమాల చిట్టా రెడీ చేశామని, కూకట్పల్లిలో కాంగ్రెస్ హవా తట్టుకోలేకనే కృష్ణారావు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, వీటిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# న్యూ పద్మా నగర్ కాలనీ నందు పర్యటించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 05 (వన్ నేషన్): చంపాపేట్ డివిజన్ పరిధిలోని న్యూ పద్మా నగర్ కాలనీలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా బాక్స్ డ్రెయిన్ల నుంచి వరద నీరు పొంగిపొర్లి సమీపంలోని ఇండ్లలోకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం న్యూ పద్మా నగర్ కాలనీలో పర్యటించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించారు. వంగ శంకరమ్మ ప్రాంతం నుంచి నిర్మించిన నూతన బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తయ్యాయని, అయితే డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడం, అలాగే నిర్మాణ సమయంలో ఉపయోగించిన ఇసుక బస్తాలు, సెంటరింగ్ సామగ్రిని తొలగించకపోవడంతో వరద నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు ఇండ్లలోకి చేరిందని స్థానికులు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అన్ని బాక్స్ డ్రెయిన్లను వెంటనే తెరిచి పూడిక, చెత్తాచెదారం, నిర్మాణ సామగ్రిని తొలగించి వరద నీరు ఎలాంటి ఆటంకం లేకుండా సాఫీగా వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, కృష్ణమాచారి, గండికోట శ్రీనాథ్,సదానంద రెడ్డి,రవి ముదిరాజ్, ఉమామహేశ్వర్, శివ,జగదీష్, సురేందర్ రెడ్డి,వసంత, వసంత్, రాజశేఖర్ రెడ్డి పలు కాలనీవాసులు అల్లంపల్లి శ్రీనివాస్,జయవర్ధన్ రెడ్డి,విజయనంద్ రెడ్డి,శ్రీను యాదవ్,శ్రీనుపంతులు, యాదయ్య,సుధాకర్ రెడ్డి,నరహరి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉన్నప్పుడే గౌడ కులస్తులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదుగగలరు

**టీపీసీసీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**



ఎల్బినగర్ ప్రతినిధి, ఆగస్టు 05 (వన్ నేషన్): రాయదుర్గంలో గౌడ సంఘం భవనం ప్రారంభం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ. రాయదుర్గం గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ... గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. కులంలో ఎవరికైనా రాజకీయంగా అవకాశాలు వచ్చినప్పుడు అందరూ సహకరించి ప్రోత్సహించినప్పుడే.. వారు ఉన్నత స్థానంలోకి వెళ్లడం ద్వారా మిగతా వారికి కూడా అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ , ఆనంద్ గౌడ్ , రాయదుర్గం గౌడ సంఘం అధ్యక్షులు రాములు గౌడ్, వేంకటేష్ గౌడ్ , భరత్ కుమార్ గౌడ్ , హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, సుధాకర్ గౌడ్, సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ పనులకు శంకుస్థాపన

బాలాపూర్ ఆగస్టు 05 (వన్ నేషన్): గ్రేటర్ హైదరాబాద్ పరిధి బడంగ్పేట్ సర్కిల్ 57వ డివిజన్ నాదర్గుల్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్, కాలనీ పాలకవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతీ రవికాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రమేష్ గౌడ్, రామిడి దిలీప్ రెడ్డి, వినోద్ నాయక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ నాయకుడు జనార్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు




తిరుపతి, ఆగస్టు 5 (వన్‌నేషన్):సీనియర్ జర్నలిస్టు, జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేస్తున్న వెటరన్ జర్నలిస్టుల అసోసియేషన్ ఏపి రాష్ట్ర అధ్యక్షులు, ఆల్ ఇండియా వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ తూపల్లి జనార్ధన్ జన్మదినం సందర్భంగా బుధవారం పలువురు ఆయనకు శుభాకాంక్షలు అందజేసారు. సీనియర్ జర్నలిస్ట్ ఆదిమూలం కార్యలయంలో డాక్టర్ జనార్ధన్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా సంయుక్త కార్యదర్శి గాదె మునిచంద్రా రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు నరేంద్రరెడ్డి, సెల్వరాజ్, చంద్రశేఖర్, సుకుమార్ తదితరులు వున్నారు.

# శ్రీ మహాకాళేశ్వరి మాత ఆలయంలో శాకాంబరి దేవి రూపం



హైదరాబాద్, ఆగస్టు 5 (వన్‌నేషన్): హైదరాబాద్ పాతబస్తీలోని మిరాలం మండి శ్రీ మహాకాళేశ్వరి మాత ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని శాకాంబరి దేవి రూపంలో అత్యంత వైభవంగా అలంకరించారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారితో పాటు ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పాతబస్తీ మహంకాళేశ్వరి దేవాలయం అధ్యక్షుడు గాజుల అంజయ్య తెలిపారు. ప్రతి ఏడాది శాకాంబరి అలంకరణతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆలయ ఆనవాయితీగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ గారి 92వ జయంతివేడుకలు




హైదరాబాద్, ఆగస్టు 5 (వన్‌నేషన్): తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి 92వ జయంతివేడుకలను మన ఆలోచన సాధన సమితి మాస్ ఆధ్వర్యంలో 6వ తారీకు గురువారం ఉదయం 10 గంటలకు హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ ఇంటర్మీడియట్ కళాశాల ప్రాంగణంలో ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్లు విద్యావంతులు ఉద్యమకారులు ప్రజాసంఘ నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చియొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శంకర్ గంగపుత్ర గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వ కార్యాలయాలలో కళాశాలలో గ్రామాలలో మండలాలలో పట్టణ ప్రాంతాలలోప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర పోరాటాలు, త్యాగాలు,1969 తెలంగాణ ఉద్యమం నుంచి ఆయన అందించిన సిద్ధాంత పరమైన మార్గదర్శకత్వాన్ని యువతకు మహిళలకు అందించవలసిన బాధ్యత మనపై ఉన్నది. రాబోయే తరాలకు ప్రొఫెసర్ సారుగారు ఆదర్శప్రాయ వ్యక్తిగా నిలిచేలా ఆయన ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిలిపెల్లి శంకర్ గంగపుత్ర ., మాస్ రాష్ట్రప్రచార కార్యదర్శులు పెదవుర బ్రహ్మయ్య, కొంపోస్ నరహరి చారి, దువ్వాల శ్రీకాంత్ గంగపుత్ర , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస రవి గంగపుత్ర, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మారోజు రాజు చారి,, ,, MP Arun, Sandeep, రాజేష్ రాకేష్ నవీన్ అనిల్ రాజు కొండల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# 45 రోజుల “ఇంటింటా తెలుగుదేశం” కార్యక్రమం



ఎమ్మిగనూరు ఆగస్టు 5 (వన్‌నేషన్): ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం సారాంశం నందవరం మండలం, ఇబ్రహీంపురం గ్రామంలో మాన్యశ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారి మార్గదర్శకత్వంలో 45 రోజుల “ఇంటింటా తెలుగుదేశం” కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్ర శేఖర్ అన్న గారు, ఎమ్మిగనూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కురువ మల్లయ్య గారు, మండల పార్టీ అధ్యక్షులు ఖాసీం వలి గారు, పాల్గొని గ్రామస్తులను నేరుగా కలిశారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గత 2 ఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి తెలుగుదేశం కరపత్రాలు అందజేశారు. క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ విరేష్ గారు, కో క్లస్టర్ ఇంచార్జ్ సుధీర్ గారు, మండల కమిటీ సభ్యులు శంకరమ్మ గారు, సీనియర్ నాయకులు నర్సిముడు గారు, బూత్ కన్వీనర్లు గాలప్ప గారు, గణేష్ గారు, జనసేన నాయకులు ఎల్లప్ప గారు, సుందర్రాజు, జయన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆషాఢ మాస గోరింటాకు పండుగ

## వేడుకల్లో పాల్గొని మహిళలు,యువతులు సందడి

**ఎల్బీనగర్, ఆగస్ట్ 5/ వన్ నేషన్ :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ లోని శివ గంగ కాలనీ శ్రీ దుర్గ భవాని మహిళ గ్రూప్ ఆధ్వర్యంలో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని గోరింటాకు పెట్టుకొని ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గోరింటాకును సేకరించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులకు





సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆషాఢ మాస విశిష్టతను చాటుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, ఈ కార్యక్రమంలో యువతులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఆషాఢ మాసం సందర్భంగా ప్రతి ఏడాది ఈ గోరింటాకు వేడుకలను నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివగంగా కాలనీ మహిళలు గ్రూప్ సభ్యులు యువతలు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న పెన్షనర్ల మహాధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 5 (వన్‌నేషన్):** ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వేదికగా పెన్షనర్ల మహా ధర్నాకు పిలుపునిచ్చామని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్దారుల సంయుక్త కార్యాచరణ సమితి జె ఏ సి చైర్మన్ కె.లక్ష్మయ్య తెలిపారు. సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో




జేఏసీ సభ్యులతో కలిసి పెన్షనర్ల మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడగానే ఇస్తానన్న ఆరు నెలల లోపు ఆరోగ్య కార్డులతో నగదు రహిత వైద్యం,మంచి ఫిట్మెంట్తో పిఆర్సి,కరువుబత్యం, వాయిదాలు,మంజూరు, బకాయిల నగదు చెల్లింపు లాంటి హామీలు గాలికి వదిలేసారు అన్నారు.ప్రభుత్వ అసమార్థతతో పెన్షన్ దారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని తమకు ఇచ్చిన హామీలను పోరాడి సాధించుకోవడానికే మహాధర్నాలు చేపట్టామని అన్నారు. అయినా కూడా ప్రభుత్వం దిగిరాకుంటే తమతో తమ వెనక ఉన్న యువతరం ఓటు,తమ ఓటు అనే ఆయుధంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# రంగదాముని చెరువు అభివృద్ధి పనులు హైడ్రా కమిషనర్ తో కలిసి పరిశీలించిన బండి రమేష్

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (వన్‌నేషన్):** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ (బుధవారం) సాయంత్రం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో కలిసి కూకట్‌పల్లి రంగధాముని చెరువు ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు.



ఈ సందర్భంగా చెరువు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన బండి రమేష్ , రాబోయే బతుకమ్మ మరియు వినాయక చవితి పండుగల సందర్భంగా రంగధాముని చెరువు వద్ద భారీ ఎత్తున జరిగే బతుకమ్మ వేడుకలు, వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీటి వసతి, విద్యుత్ వెలుగులు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు 10 ఎకరాల భూమిని వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలకు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంతంలో వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.దదీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ, చెరువు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ అధ్యక్షులు లక్ష్మయ్య, బీ–బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు రాజేష్, బాలాజీ నగర్ మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, ఏఎంసీ డైరెక్టర్ అస్లాం, మోతీనగర్ డివిజన్ అధ్యక్షులు చౌదరి, ఏ–బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ

**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 05 (వన్ నేషన్):** సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ సూచించారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ షాపింగ్, పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో, అలాగే డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫోన్ చేయడంతో పాటు వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి. ఉదయ్ కిరణ్, అధ్యాపకులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల నివారణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవ్యులు పటెల్స్ ప్రజాప్రతినిధులు అందరకి

# నా హృదయ పూర్వక నమస్కారంలు

## శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆశీర్వాదములు



**వరంగల్, ఆగస్టు 05 (వన్ నేషన్):** ఈ నెల ఆగష్టు 23 తారికు ఆదివారం రోజున శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం భవనంలో నూతనంగా రెండు అంతస్తులలో ఆదనపు గదులు ప్రారంబోత్సవంజరగును. శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుంది. మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు సత్ర భవన నిర్మాణములో రూము దాతలుగా సహకారం అందించిన భవన నిర్మాణ రూము దాతలు కుల సంఘం నాయకులు అందరకి ఆహ్వానం పత్రికలు ఇవ్వడం జరగుతుంది. ఈ రోజు వరంగల్ జిల్లా లో ప్రజ ప్రతినిధులు శ్రీ కొండ మురళి అన్న పటేల్ మాజీ ఎంఎల్సీ గారికి. రాష్ట దేవాదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ కొండ సురేఖ గారికి ఇన్విటేషన్ ఆహ్వన పత్రికలు శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్న దాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కటుకం పెంటయ్య పటేల్ కలసి ఆహ్వన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కోల జనార్దన్ పటేల్ .జిల్లా కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసిన

# మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 05 (వన్ నేషన్) :** ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ సౌకర్యం లేని కాలనీల్లో తక్షణమే డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపట్టి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి రావడం, దుర్వాసన, దోమల బెడద పెరగడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు.దప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని అవసరమైన నిధులు మంజూరు చేసి, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం -- హయత్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగుతుంది" అని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు.



Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

## శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో జరుగుతున్న

# 78వ బోనాల వార్షిక ఉత్సవాలు

**హైదరాబాద్, ఆగస్టు 5 (వన్‌నేషన్):** హరిబౌలిలోని చారిత్రిక శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో జరుగుతున్న 78వ బోనాల వార్షిక ఉత్సవాల సందర్భంగా బుధవారం నాడు సాయంత్రం శ్రీ అక్కన్న మాదన్న ప్రార్ధన మందిరంలో ఏర్పాటు చేసిన బోనాల ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ సలహాదారులు వి.హనుమంతరావు ప్రారంభించారు. ముందుగా శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వి.హెచ్ మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన చరిత్ర కలిగిన శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని బోనాల పండుగ సందర్భంగా సందర్శించి అమ్మవారి ఆశీసులు తీసుకోవడం






జరుగుతుందని అమ్మవారి దీవెనలతో రాష్ట్రంలో వర్షాలు కురిసి అని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరడం జరిగిందని, అలాగే బోనాల సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, గతంలో దేవాలయానికి విచ్చేసిన ప్రముఖుల, బోనాల విశిష్టత, బోనాల జాతరను ఈ చిత్ర ప్రదర్శనలో పొందుపరచిన నేటి తరానికి తెలియజేసే విధంగా ఉందని అన్నారు. పాతనగర అభివృద్ధి కోసం ప్రభుత్వం మెట్రో రైలు పనులు చేపట్టడం జరుగుతుందని వి.హెచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌కు మరో ఐదు రోజులే గడువు

**ఆగస్టు 10లోపు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (వన్‌నేషన్):** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి మరో ఐదు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు ఆగస్టు 10లోపు ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు చివరి రోజు వరకు వేచి ఉండకుండా వెంటనే తమ పరిధిలోని బీఎల్ఓను సంప్రదించి పూర్తి వివరాలతో ఫారాలను సమర్పించాలని కోరారు. అసంపూర్ణంగా లేదా తప్పుగా నింపిన ఫారాల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, అన్ని వివరాలను సరిచూసుకుని సమర్పించాలని సూచించారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు కూడా తమ పేరు, చిరునామా, వయస్సు, లింగం తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏఈఆర్ఓ) లేదా బీఎల్ఓలను సంప్రదించి గడువులోపు సవరణలు చేయించుకోవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకుండా భారత ఎన్నికల సంఘం జారీ చేసిన అధికారిక మార్గదర్శకాలను మాత్రమే అనుసరించాలని సూచించిన కలెక్టర్, చివరి నిమిషంలో రద్దీని నివారించేందుకు వీలైనంత త్వరగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. "ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకం. అందరూ తమ వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవడంతో పాటు ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు ఆగస్టు 10లోపు తప్పనిసరిగా సమర్పించాలి.

# సంగారెడ్డి నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధికి నిధులు మంజూరు

(1వ పేజీ తరువాయి)

కొత్త రోడ్డు వేయనున్నారు. జాతీయరహదారి 65 నుంచి పరివార్ దాబా వద్ద ప్రారంభమై ఇస్మాయిల్ ఖాన్ పేట వరకు 6.50 కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. పెద్దాపూర్ నుంచి అనంత్ సాగర్ వయా తొగర్‌పల్లి, అలియాబాద్, కొండాపూర్, మారేపల్లి వరకు 16.10కిలోమీటర్ల మేర రోడ్డును బాగు చేయనున్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి.. బాగు చేయనున్న రోడ్లు ఇలా! జాతీయ రహదారి 65 నుంచి చిమ్నాపూర్ తండా వరకు 6.67కిలోమీటర్ల మేర రోడ్డు బాగు చేయనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని జేసీ బంగ్లా నుంచి మల్కాపూర్ ఎక్స్ రోడ్డు వరకు వయా రాజంపేట వరకు 3.73కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సంగారెడ్డి నుంచి తాళ్లపల్లి వరకు 1.64కిలోమీటర్ల మేర రోడ్డు బాగు చేయనున్నారు. శంకర్‌పల్లి రోడ్డు నుంచి చేర్యాల వరకు 1.97కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కంది మండలం మామిడిపల్లి నుంచి తున్కిల తండా వయా గొల్లగూడెం తండా వరకు 1.73కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కంది మండలం ఎర్దనూరు నుంచి ఇస్మాయిల్ ఖాన్ పేట వరకు 1.58కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. శంకర్‌పల్లి రోడ్డు నుంచి కంది మండలంలోని కలివేముల, చెర్లగూడెం వరకు 2.76కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సదాశివపేట మండలంలోని జాతీయ రహదారి 65 నుంచి మెలిగిరిపేట వరకు వయా ఆరూరు మీదుగా 2.95కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సదాశివపేట మండలం సదాశివపేట నుంచి మాచిరెడ్డిపల్లి వరకు వయా వెంకటపూర్ వరకు 5.72కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. అనంత్ సాగర్ నుంచి సదాశివపేట పట్టణం, వయా రేజింతల్ మీదుగా 3.63కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. సదాశివపేట మండలంలోని మోమిన్‌పేట రోడ్డు నుంచి అనంత్‌సాగర్ వరకు 4.52కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండల కేంద్రం నుంచి ఎదురుగూడెం వరకు 2.35కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండలం గొల్లపల్లి నుంచి పరమేశ్వర గుట్ట వరకు 2.87 కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండల కేంద్రం నుంచి నాగ్‌సాన్‌పల్లి వరకు 1.15కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు. కొండాపూర్ మండలం మారేపల్లి నుంచి సీహెచ్ కోనాపూర్ వరకు 10.5కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాహత్ ఖానం



**యాదాద్రి జిల్లా : రామన్నపేట ఆగస్టు 5, (వన్ నేషన్) :** దోస్తు స్పెషల్ డ్రైవ్ ఫేస్ షెడ్యూల్ విడుదలైందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 6 నుంచి 11 వరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెబ్ ఆప్షన్ ఈనెల 6 నుంచి 12 వరకు ఆయా కళాశాలలోని ఆయా కోర్సులను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగగా 14 నుండి 18 వరకు ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులు 17,18 తేదీల్లో ఇంటర్మీడియట్ ఒరిజినల్ టి.సి. సర్టిఫికెట్ తో పాటు ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ పత్రాలతో కళాశాలకు విచ్చేసి అడ్మిషన్ కు సంబంధించిన కన్ఫర్మేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కళాశాలలో కన్ఫర్మేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నవారు ఇంట్రా కాలేజ్ ఫేస్.2 ద్వారా ఆగస్టు 20,21 తేదీల్లో విద్యార్థులు తమ దోస్త్ వ్యక్తిగత లాగిన్ ద్వారా కళాశాల స్థాయిలో కోర్సు మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని ఇందుకు సంబంధించిన సీట్ల కేటాయింపు 22న జరుగుతుందని తెలియజేశారు. ఇది అడ్మిషన్లకు సంబంధించి చివరి అవకాశం కాబట్టి ఇప్పటివరకు ఏ కళాశాలలో కూడా ప్రవేశం పొందని ప్రతి విద్యార్థి తప్పకుండా ఆన్లైన్ ద్వారా గాని కళాశాల కార్యాలయంలో సంప్రదించి గాని దరఖాస్తు చేసుకొని అడ్మిషన్లు పొందాలని తెలియజేశారు. సకల సదుపాయాలు, సుదీర్ఘ అనుభవముగల ప్రతిభావంతులైన అధ్యాపకులు గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని తెలిపారు.

# కేజీబీవీ పాఠశాల అభివృద్దే లక్ష్యం

**- కేజీబీవీ చైర్మన్ భీమన్న - పాఠశాలకు 30వేల రూపాయల స్టేషనరీ వితరణ**



**నందవరం ఎం. బాలకృష్ణ ఆగస్టు 5 (వన్ నేషన్):** కేజీబీవీ పాఠశాల అభివృద్ధి తన లక్ష్యమని కేజీబీవీ విద్యాకమిటీ చైర్మన్ సి.భీమన్న తెలిపారు.ఆయన బుధవారం పాఠశాలకు 30 వేల రూపాయల స్టేషనరీని ప్రిన్సిపల్ శైలజకు అందించారు.30 వేల రూపాయల విలువ గల బీరువా, ర్యాక్,20 కుర్చీలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ భీమన్న మాట్లాడారు.పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయులు కూర్చోవడానికి,సమావేశాలు జరిగినప్పుడు అతిధులకు కూర్చోవడానికి కుర్చీలు తక్కువ ఉండడం ఇబ్బంది కలిగించిందని తెలిపారు. పాఠశాలకు అవసరమైన 20 కూర్చిలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా పాఠశాల రికార్డులను భద్రపరచడానికి బీరువ,రాకు ను ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ మాట్లాడారు.పాఠశాల అభివృద్ధికి చైర్మన్ కృషి చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.ఆయనను అభినందించారు.

# ప్రతిభతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ ఆగస్టు 5 (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ ప్రజాభవన్‌లో డాక్టర్ స్వర్ణలత సహోదరి ఫౌండేషన్ మరియు మెప్మ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనిఫామ్ టైలరింగ్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సర్టిఫికెట్లు మరియు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ స్వర్ణలత సహోదరి ఫౌండేషన్ చేపట్టిన ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపిస్తూ ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని అభినందించారు. యూనిఫామ్ టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలు తమ ప్రతిభతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, డివిజన్లలో నిర్వహించి మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్ జన్మదిన వేడుకలు

**ఎర్ర యాకన్న, TPUS రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు.**



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 5 (వన్‌నేషన్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ ప్రాంతంలో సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్ జన్మదిన వేడుకలు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, కూకట్పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ వివిధ పత్రిల్లో అనేక ప్రత్యేకమైన కథనాలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారం మార్గం చూపారని కొనియాడారు. హోదాల కోసం కాకుండా సామాజిక స్పృహ, సామాజిక భద్రత, సామాజిక బాధ్యత కోసం కృషి చేసేవారని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ నిత్యం తడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా నిలుస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, అంతేకాకుండా సహచర జర్నలిస్టులకు బాసటగా నిలుస్తూ జర్నలిస్టులకు ఏమైనా సమస్యలు వస్తే వాటి కోసం పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు. అందుకే ఆయనను ఇటు అధికారులు, అటు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు గౌరవిస్తారని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యా వెంకట్ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబు, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, కూకట్పల్లి కార్యవర్గ సభ్యులు సుజాత, నవీన్,నాగరాజు, సభ్యులు కోటేష్ ,శివ రామ్, పుట్టి నగేష్, ప్రహ్లాద్ కుమార్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.